# హ్యాండ్లూమ్ మార్క్ (చేనేత ముద్ర) పథకము

## నేపథ్యం

భారతదేశపు అత్యున్నత సాంస్కృతిక వారసత్వానికి ఎల్లలులేని సూచికగా చేనేత వస్త్రం గణనీయమైన ప్రగతిని సాధించింది. ఒక ఆర్థిక కార్యకలాపంగా దేశంలో ఎక్కువ మందికి జీవనోపాధి కల్పిస్తున్న రంగంగా వ్యవసాయం తరువాత చేనేత రంగం రెండవ స్థానంలో నిలుస్తున్నది. చేనేత పరిశ్రమ ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 65 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నదని, దేశవ్యాప్తంగా దాదాపు 35 లక్షల మగ్గాలు ఉన్నాయని అంచనా. కాగా 2005-06 ఆర్థిక సంవత్సరంలో చేనేత వస్త్రాల ఉత్పత్తి ఇంచుమించు 61,880 లక్షల చ.మీ. ఉంటుందని అంచనా. ఇదే ఆర్థిక సంవత్సరములో దేశంలో చేనేత, మిల్లు, యంత్ర మగ్గాల ద్వారా ఉత్పత్తి అయిన మొత్తం వస్త్రోత్పత్తి దాదాపు 16 శాతం ఉంటుందని అంచనా.

జనాభా పెరుగుదల, ఆర్థిక పురోగతి కారణంగా జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ పరిమాణం విస్తరించ వచ్చుని, వస్త్రాల తలసరి వినియోగం పెరగవచ్చునని ఒక అంచనా. వస్త్రాలను లఘు పరిమాణంలో వాణిజ్య పరంగా ఉత్పత్తి చేయడంలో, సరికొత్త ప్రక్రియలను స్వాగతించడంలో, కొత్త డిజైన్ల వైపు మళ్ళడంలో, సరఫరా దారుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తుల్ని అందించడంలో, అద్వితీయమైన డిజైన్లు సృష్టించడంలో యంత్ర మగ్గాలు మరియు మిల్లు పరిశ్రమల కంటే చేనేత రంగం మంచి వాడిమి కలిగి వుంది.

చేనేత రంగం ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటోంది. చేనేత మగ్గాలపై ప్రధానంగా నూలు ఆధారంగానే నేతపని కొనసాగుతున్నప్పటికీ, భవిష్యత్తులో దారపు పోగుల వినియోగ విధానం నూలు మరియు ఇతర ఫైబర్ దారాలను సమాన స్థాయిలో వినియోగించుకుంటుందని భావిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో చేనేత రంగానికి చెందిన ఉత్పత్తిత్తులు అతి తక్కువ వ్యయానికే మిల్లు యంత్రాలపై యధాతదంగా తయారుచేయబడుతున్నాయి. ప్రభుత్వం ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని మొత్తం వస్త్ర పరిశ్రమ ఆరోగ్యంకరమైన రీతిలో అభివృద్ధి చెందడానికి అవసరమైన పరిస్థితుల్ని కల్పించడం కోసం కృషి చేస్తున్నది. అదే సమయంలో మిల్లులు, యంత్ర మగ్గాల దురాక్రమయ నుంచి చేనేత రంగాన్ని పరిరక్షించడం కోసం చేనేతలోని పలు అంశాలను తగిన విధంగా నిర్వహించి, వర్ణణాత్మకంగా విశదీకరించింది.

నేత పనివారి సంక్షేమానికి, వారి ప్రయోజనాలను కాపాడటానికి భారత ప్రభుత్వ చేనేత అభివృద్ధి కమీషనర్ కార్యాలయం పలు అభివృద్ధి పథకాలను, కార్యక్రమాలను అమలుపరుస్తున్నది. చేనేత ఉత్పత్తుల ఏకీకృత గుర్తింపు కోసం 'హ్యాండ్లూమ్ మార్క్' (చేనేత ముద్ర) ని పరిచయం చేయాలని ఈ కార్యాలయం ప్రతిపాదించింది. చేతితో నేసిన ఉత్తుత్తులకు ప్రాచుర్యం కల్పించడానికి మాత్రమే కాకుండా,

వినియోగదారుడు తాను కొన్న ఉత్పత్తులు చేతితో నేసినవేనని నిర్ధారించుకోవడానికి కూడా ఈ మార్క్ ఉపయోగపడుతుంది. అంతే కాకుండా ఇది కాకుండా ఉత్పత్తి లేదా ఉత్పత్తిదారులని స్పష్టంగా గుర్తించడానికి తోడ్పడుతుంది. ఈ విధంగా 'హ్యాండ్లూమ్ మార్క్' (చేనేత ముద్ర), చేనేత ఉత్పత్తిని స్పష్టంగా నిర్వచించడంలో, పోటి ఉత్పత్తిదారుల నుంచి వేరు పర్చడంలో, వినియోగదారులను అనుసంధానించడంలో ఒక శక్తివంతమైన, సృజనాత్మక పనితీరుకు గుర్తుగా ఉండిపోతుంది.

<u>చేనేత ముద్ర ('హ్యాండ్లూమ్ మార్క్').</u>

చేనేత ముద్రను రూపొందించే బాధ్యత అహ్మదాబాదులోని 'నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్' కు అప్పగించబడింది. చేనేత స్వాభావికంగా ఉండే నిలువు, అడ్డం దారపు పోగుల అల్లిక నుంచి ఈ ముద్రను రూపొందించడం జరిగింది. చేనేత రంగంలో కృషి చేస్తున్న అనేక సంస్థలు వాటి పరిజ్ఞానాన్ని పంచడాన్ని, నేతకారులు నేత ద్వారా తమ నైపుణ్యాలను అందించడాన్ని ఈ దారపు పోగులు సూచిస్తాయి. వీరిద్దువురి మధ్య జరిగే సంప్రదింపులు సన్నిహిత అనుసంధానానికి దారితీస్తాయి. ఈ అల్లికల్లో అడ్డం, నిలువు దారపు పోగులు సమబాహు త్రిముఖ ఆకారాన్ని (త్రీ డైమెన్షనల్ క్యూబ్) ఏర్పర్చడానికి వంచిన తీరుని గమనించవచ్చును.

ఈ మార్క్ రెండు రూపాలలో ఉంటుంది. ఒకటి దేశీయ వినియోగానికి, రెండవది అంతర్జాతీయ మార్కెటింగ్ వినియోగానికి, దేశీయ వినియోగానిక ముద్ర కింద 'Handloom' (చేనేత) అని రాసి ఉంటుంది. అంతర్జాతీయ మార్కెటింగ్ వినియోగం కోసం రూపొందించిన ముద్ర కింద 'hand woven IN INDIA' (భారత్ లో చేతితో నేయబడింది) అని రాసి ఉంటుంది.

<u>పథకానికి తోడ్పాటునిస్తున్న విధానాలు:</u>

2004-09 విదేశీ వాణిజ్య విధానానికి 7 ఏప్రిల్ 2006న ప్రకటించిన వార్షిక అనుబంధంలో క్రింది అంశాన్ని పేర్కొన్నారు. గుర్తించిన విలువ ఆధారిత మత్స్య మరియు తోలు ఉత్పత్తులు, స్టేషనరీ వస్తుతులు, టపాకాయలు, ఆట వస్తువులు, చేనేత ముద్ర గల ఉత్పత్తులు, హస్తకళా ఉత్పత్తుల ఎగుమతి టర్నోవర్ లో 50 శాతం FOB శాతం విలువలో 2.5 శాతం రేటు సంకాల మేరకు పరపతి సదుపాయాన్ని ఈ కార్యక్రమం అనుమతిస్తుంది.

<u>చేనేత ముద్ర వివరణ:</u>

- ట్రేడ్ మార్క్ చట్టం, 1999 క్రింద, అదే విధంగా కాపీరైట్ నమోదు కోసం కాపీరైట్ చట్టం, 1957 క్రింద ట్రేడ్ మార్కు దృవీకరణ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేయడం జరిగింది.
- సులభ గుర్తింపు, వర్గీకరణ కోసం ప్రతి లేబుల్ వెనుక ఒక కోడ్ ఉంటుంది. ఉదా: దేశీయంగా జరిపే అమ్మకాల కోసం వస్త్రాలపై DF (Domestic Fabric) అని రాసి దాని తర్వాత ఒక కోడ్ సంఖ్యను ముద్రిస్తారు. తయారీ (కుట్టిన) వస్త్రాల దేశీయ అమ్మకాల కోసం DM (Domestic

Made-Ups & Garments); ఎగుమతి వస్త్రాల కోసం EF (Export Fabric); తయారీ వస్త్రాల ఎగుమతి కోసం EM (Export Made-Ups &b Garments) అని రాసి దాని తర్వాత ఒక కోడ్ సంఖ్యను ముద్రిస్తారు.

**లేబుల్ ని అమర్చే విధానం.**

- చేతితో నేసిన వస్త్రమ ద్వారా తయారైన తయారీ ఉత్పత్తిపైన ఒక లేబుల్ని అంటిస్తారు. ఉత్పత్తిదారుడు ఈ లేబుల్ని టాగ్ గన్ ద్వారానైనా లేదా కుట్టు ద్వారానైనా అంటించే సౌలభ్యం ఉంది.
- చేనేత వస్త్రమైతే ఆ వస్త్రం మడతలోని (తాన్) లోపలి చివరన లేబుల్ అంటిస్తారు.
- వినియోగదారుడికి రిటేల్ ద్వారా అమ్మకం జరిగినప్పుడు రిటేల్ వర్తకులు ఆ వస్త్రం నుంచి కత్తిరించే అన్ని ముక్కలపై (కట్ పిసెస్) లేబుల్ అంటిస్తారు.

**పరిధి:**

- అన్ని చేనేత వస్త్రాలు మరియు వాటి నుంచి తయారైన ఉత్పత్తులు ఈ పథకం పరిధిలోకో వస్తాయి.
- దేశవ్యాప్తంగా ఈ చేనేత ముద్ర పథకం అమలులో ఉంటుంది. వ్యక్తిగత నేతకారులు, ప్రాథమిక మరియు ఉన్నతస్థాయి చేనేత సహకార సంఘాలు, మాస్టర్ నేతకారులు, చేనేత అభివృద్ధి కార్పొరేషన్లు, రిటేలర్లు, ఎగుమతిదారులు ఈ పథకంలో పాల్గొని ఇందులోని ప్రయోజనాలు పొందడానికి హక్కు కలిగి ఉంటారు.

**లక్ష్యాలు:**

- దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ లో చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంపొందించడం.
- ఉత్పత్తి అసలైనదేనని, శుద్ధమైనదని వినియోగదారులకు హామీ కల్పించడం.
- చేనేతకారులకు అంతర్జాతీయ మార్కెటింగ్ లో సంబంధాలు పెంపొందించడం.
- చేనేత ఉత్పత్తుల సరఫరా సంబంధాలను దృఢతరం చేయడం.
- దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ లో చేనేత ఉత్పత్తుల ధరల వాస్తవీకరణను మెరుగుపర్చడం.
- చేనేత వర్గాల సంపాదనను వృద్ధి చేయడం.
- చేనేతకారులకు వారి పనిలో ఎలాంటి ఆటంకం లేకుండా ఏడాది పొడవునా నిరంతరంగా పని కొనసాగించుకోవడానికి సహకరించడం.
- భారత ప్రభుత్వం అమలుపర్చే పథకాల ద్వారా చేయూత పొందడానికి, భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు చేనేత పంపిణీలు, నేతకారుల సమాచారం ఆధారంగా డాటాబేస్ ని అభివృద్ధి పరచడం.

**పథకం అమలు:**

దేశ వ్యాప్తంగా చేనేత ముద్ర కార్యక్రమాన్ని అమలుపర్చడానికి అమలు ఏజెన్సీగా 'టెక్స్ టైల్స్ కమిటీ' (వస్త్ర సమితి) నియమితమైంది.

**చేనేత ముద్ర పొందే విధానం.**

- టెక్స్ టైల్స్ కమిటీ ప్రాంతీయ కార్యాలయం నుండి దరఖాస్తు ఫారాలను పొందవచ్చు.
- ఈ పథకం దుర్వినియోగం కాకుండా ఉండేందుకు వ్యక్తిగత చేనేతకారులు, ప్రాథమిక మరియు ఉన్నతస్థాయి చేనేత సహకార సంఘాలు, మాస్టర్ నేతకారులు, చేనేత అభివృద్ధి కార్పొరేషన్లు, చేనేత రిటేలర్లు, ఎగుమతిదారుల పనిప్రదేశం వద్దె తనిఖీలు జరిపిన తర్వాత దరఖాస్తు ఫారాలను నమోదు చేసుకుంటారు.
- అసలైన చేనేతకారులు, మాస్టర్ చేనేతకారులు, సొసైటీలు, రిటేలర్లు మరియు ఎగుమతిదారులు నిర్ణీత రుసుము చెల్లించి, వారిపేర్లు నమోదు చేసుకున్న తర్వాత, ఒప్పందంపై సంతకాలు చేస్తారు.
- లేబుళ్ళను వార్షిక ఉత్పత్తి మరియు అమ్మకాల అంచనా ఆధారంగా సరఫరా చేస్తారు. ఎగుమతి దారులకు మాత్రం త్రైమాసిక పద్ధతిలో చేస్తారు.
- ఎగుమతిదారుల విషయంలో గడచిన సంవత్సరం పరితీరుని అనుసరించి చార్టర్డ్ అకౌంటెంట్ జారీచేసే సర్టిఫికేట్ ఆధారంగా ప్రాథమిక పరశీలన నిర్వహిస్తారు.
- నమోదైన యూజర్లు/సభ్యులు తమ నెలవారీ రిటర్న్స్ దాఖలు చేయాల్సి ఉంటుంది.

**రిజిస్ట్రేషన్ రుసుము**

| క్ర.సం. | సభ్యుల వివరాలు | వార్షిక రిజిస్ట్రేషన్ రుసుము |
|---|---|---|
| 1. | వ్యక్తిగత చేనేతకారులు | రూ. 100/- |
| 2. | మాస్టర్ చేనేతకారులు | రూ.2,000/- |
| 3. | ప్రాథమిక చేనేత సహకార సంఘాలు | రూ.2,000/- |
| 4. | ఉన్నత చేనేత సహకార సంఘాలు మరియు చేనేత అభివృద్ధి కార్పొరేషన్ | రూ.5,000/- |
| 5. | ట్రేడర్లు, రిటేలర్లు (దేశీయ మార్కెట్) | రూ.5,000/- |
| 6. | ఉత్పత్తి ఎగుమతిదారులు (ఎగుమతి మార్కెట్) | రూ.10,000/- |
| 7. | వాణిజ్య ఎగుమతిదారులు (ఎగుమతి మార్కెట్) | రూ.10,000/- |

**లేబుల్ ధర:**

చేనేత ముద్ర లేబుళ్ళను పాలిస్టర్ టఫ్పేటా వస్త్రంపై తయారుచేస్తారు. 'OEKOTEX100' ప్రమాణాలను అనుసరిస్తూ విధిగా ధృవీకరణ పొందిన సంస్థల నుంచి మాత్రమే ఈ లేబుళ్ళను సేకరిస్తారు. అంతర్జాతీయ కొనుగోలుదారుల పర్యావరణ స్నేహపూరిత అవసరాల పట్ల, పై ప్రమాణాలు జాగరూకత వహించడం వల్ల ఈ నిబంధన అమలులో ఉంది. ఒక్కో లేబుల్ ధర రూ.1.25 పై. నమోదిత సభ్యులు (యూజర్లు) తమ ఉత్పత్తి/అమ్మకాల సామర్థ్యం అంచనాల మేరకు లేబుళ్ళను కొనుగోలు చేయడానికి అర్హత కలిగివుంటారు.

**తనిఖీ ప్రమాణాలు:**

- అధికారుల బృందం ఒక కాలమంతో నిఘా తనిఖీలు చేపడుతుంది.
- మార్కెట్ నుంచి శాంపిల్ కొనుగోళ్ళ ద్వారా చేనేతముద్ర గల ఉత్పత్తులను యాదృచ్ఛికంగా పరిశీలించడం.
- ఉత్పత్తిదారులు చేనేత ఉత్పత్తుల్ని వాణిజ్య ఎగుమతిదారులకు, రిటేలర్లకు సరఫరా చేసే సమయంలో కావలసిన ఇతర వాణిజ్యపరమైన దస్తావేజులతో పాటు సదరు ఉత్పత్తి చేనేత మగ్గంపై తయారైనదేనని హామీ పత్రాన్ని జతపర్చాల్సి ఉంటుంది.
- టెక్స్ టైల్స్ కమిటీ మరియు నమోదిత సభ్యులు ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత చేనేత ముద్రను దుర్వినియోగపర్చినట్లయితే సభ్యుల్ని అపరాధ శిక్షలకు గురిచేసే నియమాలను కూడా వీరి ఒప్పంద పత్రాలలో పొందుపర్చారు.

  + మొదటి నియమాన్ని అనుసరించి ప్రాథమిక దర్యాప్తు అనంతరం వారి సభ్యత్వాన్ని రద్దుచేస్తారు. తర్వాత సభ్యులకు లేబుళ్ళ సరఫరా తక్షణం నిలిపివేస్తారు.
  + రెండవ నియమం ప్రకారం వ్యక్తులపై/వ్యవస్థలపై చర్యలు తీసుకుంటారు. ట్రేడ్ మార్కుల చట్టం – 1999లోని – చాప్టర్-12లో పొందుపర్చిన నియమాలను అనుసరించి కనీసం ఆరు నెలలకు తక్కువ కాకుండా గరిష్టంగా మూడేళ్ళ కాలానికి జైలు శిక్ష ఖరారు చేయవచ్చు. దీనితోపాటు రూ.50 వేలకు తక్కువ కాకుండా గరిష్టంగా రెండు లక్షల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు. భవిష్యత్తులో మళ్ళీ నేరం చేసినట్లు రుజువైతే దాని తీవ్రతను బట్టి ఇంకా ఎక్కువ మొత్తంలో కూడా జరిమానా విధించే ఉంటుంది.
  + మూడవ నియమం ప్రకారం కూడా వ్యక్తులపై/వ్యవస్థలపై చర్యలు తీసుకోబడతాయి. కాపీరైట్ చట్టం-1957 లోని చాప్టర్ 13లో పొందుపర్చిన నియమాలను అనుసరించి శిక్ష విధిస్తారు. ఈ శిక్ష ట్రేడ్ మార్క్ చట్టం-1999లో పొందుపర్చిన విధంగానే ఉంటుంది.

**<u>వినియోగదారులపై ప్రత్యేక శ్రద్ధ:</u>**

చేనేతముద్రతో అంటించిన లేబుల్ సాధికారతపై వినియోగదారులెవరికైనా సందేహాలున్నట్లుయితే వారు తమ బిల్లు మరియు కోడ్ నెంబర్ ప్రతితో టెక్స్ టైల్స్ కమిటీని ఆశ్రయించవచ్చు. వాస్తవాల ఆధారంగా సభ్యులతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు మరియు ట్రేడ్ మార్కుల చట్టం-1999 ని అనుసరించి టెక్స్ టైల్స్ కమిటీ చర్యలు తీసుకుంటుంది. వినియోగదారులు దీనిపై వినియోగదారుల కోర్టులను కూడా ఆశ్రయించే అవకాశముంటుంది. దీనిపై ప్రసార సాధనాలచే విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టబడతాయి.

----